జాతీయ దిన పత్రిక
తరంగాలు

## మైనారిటీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుల నియామక ప్రక్రియ ప్రారంభం


- జిల్లా ముస్లిం మైనారిటీ నాయకులు దరఖాస్తు చేసుకోవాలని పిలుపు
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్
- ఖమ్మం జిల్లా అబ్జర్వర్ సయ్యద్ హజ్మతుల్లా ఖాద్రి



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సంబంధించిన మైనారిటీ సెల్ జిల్లా చైర్మన్ కమిటీలను రద్దు చేసి కొత్త కమిటీల నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అబ్జర్వర్ గా సయ్యద్ హజ్మతుల్లా ఖాద్రిని నియమించిన రాష్ట్ర మైనారిటీ సెల్ చైర్మన్ మహ్మద్ ఇర్ఫాన్ అలీ ఆదేశాల మేరకు జిల్లా మైనారిటీ అద్యక్షుల ఎంపిక ప్రక్రియ చేస్తారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ కొరకు ముస్లిం మైనారిటీ నాయకులు మే 25 న సోమవారం ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షులు అబ్జర్వర్ సయ్యద్ హజ్మతుల్లా ఖాద్రి సమక్షంలో దరఖాస్తులు స్వీకరించబడతాయి. ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి వచ్చి దరఖాస్తు చేసుకోవాలని, నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఖమ్మం జిల్లా అబ్జర్వర్ సయ్యద్ హజ్మతుల్లా ఖాద్రి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సంబంధించిన మైనారిటీ సెల్ జిల్లా చైర్మన్ కమిటీలను రద్దు చేసి కొత్త కమిటీల నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అబ్జర్వర్ గా సయ్యద్ హజ్మతుల్లా ఖాద్రిని నియమించిన రాష్ట్ర మైనారిటీ సెల్ చైర్మన్ మహ్మద్ ఇర్ఫాన్ అలీ ఆదేశాల మేరకు జిల్లా మైనారిటీ అద్యక్షుల ఎంపిక ప్రక్రియ. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ కొరకు ముస్లిం మైనారిటీ నాయకులు 25-5-2026 సోమవారం ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షులు అబ్జర్వర్ సయ్యద్ హజ్మతుల్లా ఖాద్రి సమక్షంలో దరఖాస్తులు స్వీకరించబడతాయి. ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి వచ్చి దరఖాస్తు చేసుకోవాలని, నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు.

## గీతాంజలి డిజి పాఠశాలలో స్కాలర్షిప్ కొరకై పరీక్ష నిర్వహణ

- గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ - డాక్టర్ వేములపల్లి సుబ్బారావు



**నర్సంపేట ప్రతినిధి, మే: 23( తరంగాలు)** అన్ని ప్రాంతాల ప్రజల అభిమానాన్ని సంపాదించుకున్న విద్యాసంస్థ గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వారు మరొక అడుగు ముందుకు వేసి అందరికీ విద్యను అందుబాటులోకి తేవాలని ఆలోచనకు శ్రీకారం చుట్టి ప్రతి సంవత్సరం స్కాలర్షిప్ పరీక్ష నిర్వహించి అందులో అత్యధిక మార్కులు సాధించిన మొదటి ఐదుగురు విద్యార్థులకు బహుమతి ప్రోత్సాహకంగా ప్రతి తరగతికి పాఠశాల ఫీజులో 50 %, 30%,20% రాయితీని ఇస్తూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి అవకాశం ఇస్తూ 24 మే 2026 ఆదివారం రోజున ఉదయం8:30 గంటల నుండి 12:30 వరకు మెయిన్ రోడ్ అయ్యప్ప గుడి ఎదురుగా ఉన్న డీజీ పాఠశాలలో పరీక్ష నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షల్లో విజయం సాధించిన విద్యార్థులకు వెంటనే రాయితీని ప్రకటిస్తూ ప్రజల్లోని విశ్వాసంతో పాటు నమ్మకాన్ని సంపాదిస్తూ విద్యార్థుల ఎదుగుదలకు ఒక మార్గంగా నిలబడుతూ కన్నవారి కలలని సహకారం చేసే ఒక దిక్సూచిలా నిలబడుతున్నది. కనుక విద్యార్థులు మరియు ప్రజలు తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని 3 వ తరగతి నుండి 10 వ తరగతి చదివేవారు వినియోగించుకొని 24మే జరగబోయే స్కాలర్షిప్ పరీక్షకు అత్యధిక సంఖ్యలో పాల్గొని స్కాలర్షిప్ కు అర్హత సాధించగలరని గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు పత్రికా ముఖంగా తెలియజేశారు.

## వడదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర్. టిఎస్



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ తగలకుండా ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎండదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, ఎండలో బయట తిరగవద్దని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని, చిన్నారులు, వయోవృద్ధులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతిరోజు సరిపడ త్రాగునీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు, టోపిని, సన్నని లేత రంగు కాటన్ వస్త్రాలను దరించాలని, ద్విచక్ర వాహనాలపై సుదూర ప్రయాణాలు చేయకూడదని, సూర్యుని కిరణాలు శరీరంపై నేరుగా పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటీతో పాటు ఓ.ఆర్.ఎస్. ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడుకోవచ్చున్నారు. అధిక మాంసకృత్తులు కలిగిన ఆహారాన్ని ,నిల్వ ఆహారాన్ని తినవద్దని, నిలిపి ఉంచిన వాహనంలో పిల్లలను లేదా పెంపుడు జంతువులను వదిలివేయవద్దని, వాహనం లోపల ఉష్ణోగ్రత పెరిగి ప్రమాదకరంగా మారవచ్చని అన్నారు.అధిక చమట,దాహం, బలహీనత,తల తిప్పడం, కండరాలు పట్టేయడం వంటి లక్షణాలు వున్నచో వడదెబ్బగా భావించి సమీప ఆరోగ్య కేంద్రం తీసుకెళ్లాలని, అవసరమైన జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పేదలకు ఆరోగ్య భరోసా సీఎంఆర్ఎఫ్

- 150 మంది లబ్ధిదారులకు రూ.44 లక్షల చెక్కులు పంపిణీ చేసిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు అందజేత



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** ఖమ్మం: కార్పొరేట్, ప్రైవేట్ ఆసుపత్రులలో అత్యవసర వైద్య చికిత్సలు చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. శనివారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల తన క్యాంప్ కార్యాలయంలో ఉభయ జిల్లాలైన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు చెందిన 150 మంది లబ్ధిదారులకు తన సిఫారసుతో మంజూరైన రూ.44 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను ఆయన పంపిణీ చేశారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి లతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తూ, లబ్ధిదారుల



దరఖాస్తులను వేగవంతంగా పరిశీలించి సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్క పేదవానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించి, అండగా నిలవడమే తన ప్రధాన లక్ష్యమని వివరించారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులంతా ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

### ఆటో డ్రైవర్లు, కార్మికులకు అండగా ఉంటాం

అనంతరం వివిధ ఆటో అడ్డాలకు చెందిన వందమంది ఆటో డ్రైవర్లకు ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ఖాకీ చొక్కాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో నిరంతరం శ్రమిస్తూ రవాణా రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆటో కార్మికులందరికీ తమ ప్రభుత్వం, తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని అభయమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దీపక్ చౌదరి, కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, రంజిత్ నాయక్, సీనియర్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు, మాజీ ఎంపీపీ గోసు మధు, డీసీసీ సెక్రెటరీ రాంపుడి రోశయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ గుమ్మా రోశయ్య, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు ఎస్డి. గౌస్, కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, చల్లా రామకృష్ణా రెడ్డి, కేకేసీ జిల్లా అధ్యక్షులు విప్లవ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు బాణాల లక్ష్మణ్, మల్లెల నాగేశ్వరరావు, కాటేపల్లి కిరణ్, ఉమర్, ఎండి. గౌస్,మాజీద్, చెరుకుమల్లి రవి, దిరిశెల శ్రీనివాసరావు, ఒంటికొమ్ము శ్రీనివాసరెడ్డి, ఏలూరి శ్రీనివాసరావు, ఉభయ జిల్లాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన జీవితానికి క్రీడలు ఎంతో అవసరం

- జిల్లా కలెక్టర్ దివాకర్.టిఎస్
- యువత ప్రతిభకు అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం
- జాబ్ మేళాలో ఎంపికైన 618 మంది అభ్యర్థులకు ప్రొవిజనల్ ఆఫర్ లెటర్లు అందజేత
- కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వస్తేనే విజయాలు సాధిస్తాం



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** ఆరోగ్యకరమైన జీవితానికి క్రీడలు ఎంతో అవసరమని ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో యువజన, క్రీడల అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగ సాధన కనెక్టింగ్ టాలెంట్ విత్ ఆపర్చునిటీస్" కార్యక్రమం జాబ్ మేళా క్రింద ఎంపికైన 618 మంది అభ్యర్థులకు జాబ్‌మేళా ప్రొవిజనల్ ఆఫర్ లెటర్లు అందజేశారు. అలాగే సీఎం కప్- 2026 రాష్ట్ర స్థాయి పోటీల్లో పతకాలు సాధించిన 72 మంది యువ క్రీడాకారులను సన్మానించారు. మొత్తం 433 మంది క్రీడాకారులు వివిధ విభాగాల్లో పతకాలు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ... గతంలో సాధారణంగా కుటుంబాల్లో క్రీడలకు అంతగా ప్రోత్సాహం ఉండేది కాదని, ప్రస్తుతం సానియా మీర్జా, తిలక్ వర్మ వంటి యువత క్రీడల్లో రాణిస్తూ ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు. ప్రస్తుతం క్రికెట్ మాత్రమే కాకుండా అనేక క్రీడల్లో యువత ప్రతిభ కనబరుస్తోందని, ఇటీవల ఒలింపిక్స్‌లో భారత క్రీడాకారులు అథ్లెటిక్స్ విభాగంలో కూడా పతకాలు సాధించడం గర్వకారణమని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచం వేగంగా మారుతోందని, ప్రముఖ ఇన్వెస్టర్ రాకేష్ ఝున్‌ఝున్‌వాలా సుమారు 50 వేల కోట్ల సంపద సంపాదించి నప్పటికీ ఆరోగ్య సమస్యలతో చిన్న వయసులోనే మరణించారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. తాను అన్ని చోట్ల పెట్టుబడులు పెట్టానని, కానీ ఆరోగ్యంపై పెట్టుబడి పెట్టలేదని ఆయన చెప్పిన మాటలను గుర్తు చేశారు. సంపద కంటే ఆరోగ్యం ముఖ్యమని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి క్రీడలు ఎంతో అవసరమని కలెక్టర్ తెలిపారు. శారీరక దృఢత్వంతో



పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా క్రీడలు అందిస్తాయని అన్నారు. ఖమ్మం జిల్లా క్రీడల్లో ఎప్పుడూ ముందంజ లో ఉంటుందని, ఇక్కడ మంచి మౌళిక వసతులు ఉన్నాయని, కోచ్‌లు అందుబాటులో ఉన్నారని తెలిపారు. క్రీడల్లో విజయాలు సాధించాలంటే శరీరాన్ని దేవాలయంలా భావించి సరైన పోషకాహారం తీసుకోవాలని గాయాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టితే దీర్ఘకాలం క్రీడల్లో కొనసాగవచ్చని సూచించారు.

ప్రతి ఒక్కరిలోనూ ప్రత్యేక ప్రతిభ ఉంటుందని, కొందరికి మేధస్సు, కొందరికి సంగీతం, నృత్యం,మరికొందరికి క్రీడల్లో ప్రతిభ ఉంటుందని,వాటిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని యువతకు సూచించారు. ఉద్యోగాలు సాధించిన యువతకు ఇది మొదటి అడుగు మాత్రమేనని, కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వచ్చి కష్టపడి పనిచేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు.చిన్న స్థాయి ఉద్యోగంతో ప్రారంభించి ప్రస్తుతం మంచి స్థాయికి ఎదిగిన యువత ఉదాహరణలు తమకు తెలిసి ఉన్నాయని, కృషి,పట్టుదలతో మంచి భవిష్యత్తు సాధించవచ్చని యువతకు ప్రోత్సాహం ఇచ్చారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ... జాబ్‌మేళాలో ఎంపికైన యువతకు అభినందనలు తెలిపారు. జాబ్‌మేళాలో 618 మంది ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. సీఎం కప్ రాష్ట్ర స్థాయి పతక విజేతలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ప్రతి విజయం జీవితంలో ఒక మైలురాయిగా నిలవాలని, అది భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షించారు. యువత అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ సునీల్ రెడ్డి, జిల్లా ఉపాధి అధికారి ఎన్.మాధ వి,కోచ్ లు, క్రీడాకారులు, విద్యార్థినీ, విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బస్సు స్వర్వీసులు ప్రారంభించాలని డీఎంకి వినతి



**కేసముద్రం, మహబూబా బాద్ జిల్లా, ప్రతినిధి, మే.23, తరంగాలు:** మహబూబాబాద్ నుండి వయా పెనుగొండ, గూడూరు, నర్సంపేట మీదుగా వరంగల్ వరకు మూడు ఆర్టీసీ బస్సులు ప్రారంభించాలని గ్రామ పంచాయతీ పాలకవర్గం మానుకోట ఆర్టీసీ డీఎంకి శనివారం వినతిపత్రం అందజేశారు. పెనుగొండ, నాయక్ పల్లి లక్ష్మి పురం, బొల్లేపెల్లి గ్రామస్తులు అనేకమంది వరంగల్ కి ప్రయాణం చేస్తుంటారు. వారి సౌకర్యార్థం తక్షణమే బస్సు సర్వీసులు ప్రారంభించాలని డీఎంకి పాలకపక్షం వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పెనుగొండ గ్రామ సర్పంచ్ కంకల లక్ష్మీకోమురయ్య, వార్డు సభ్యులు కౌటం ఉపేందర్ నాగేశ్వరి , కాలే సిరి, ముదిగిరి శ్రీను, చాపల రమేష్, కరుణాకర్, తాటి కైలాసం, బొల్లం మహేష్, పొనక సోమరాజు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టాన్ని తప్పుదోవ పట్టిస్తున్న పంచాయతీ అధికారి

**ఇల్లందు ప్రతినిధి మే 23, ( తరంగాలు):**
ఇల్లందు మండలం రాఘబోయిన గూడెం పంచాయితీ పరిధిలో అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టిల పై, సమాచార హక్కు చట్టం 2005 ఆర్.టి.ఐ (రైట్ టు ఇన్ఫర్మేషన్) ద్వారా సమాచారం అడిగినప్పటికీ 30 రోజులు గడవు దాటిన సమాచారం అందించకుండా,పంచాయతీ కార్యదర్శి కాలయాపన చేస్తున్న తీరుపై మొదటి అప్లెట్ అధికారికి దరఖాస్తు చేయనున్నట్లు దరఖాస్తుదారుడు తెలిపారు.

## కేసముద్రం: ఏఎస్ఐపై దాడి చేసిన కేసులో ముగ్గురి రిమాండ్




**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, మే. 23, తరంగాలు:**
పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్ కి పంపినట్లు ఎస్సైకె.క్రాంతి కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన కథనం ప్రకారం ఈనెల 22న రాత్రి 10 గంటల సమయంలో ఏఎస్ఐ ఆర్ సదయ్య కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధి పెనుగొండ క్రాస్ రోడ్డు వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మద్యం సేవించి ఆటోలో ఉన్న నలుగురు వ్యక్తులు దాడి చేయడం జరిగిందని, ఈ మేరకు పోలీసు విధులకు ఆటంకం కలిగించిన నలుగురి పైన ఏఎస్ఐ ఆర్ సదయ్య దర్యాప్తు ఇవ్వగా శనివారం దాడికి పాల్పడిన నలుగురు వ్యక్తులు చెరువు ముందు తండా ధరావత్ వినోద్ (26), చెరువు ముందు తండా దారావత్ గణేష్ (19), గుర్రాల గుట్ట తండా గుగులోతు రాకేష్ (22), ఉత్తర తండ ధారావత్ యాకుబ్ (24) లను నిందితులుగా గుర్తించడం జరిగిందని ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించినట్లు ధారావత్ వినోద్ అనే నిందితులు పరారీలో ఉన్నాడని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నిందితులకు చట్టం ప్రకారం కఠిన శిక్షను విధించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి



**ఇల్లందు ప్రతినిధి మే 23, ( తరంగాలు):**
ఇల్లందు మండలం బాలాజీ నగర్ గ్రామ పంచాయతీకి చెందిన ముక్త వరపు వెంకటేశ్వర్లు వృత్తి ట్రైలర్ నిన్న ఎండ తీవ్రంగా ఉండటంతో వడ దెబ్బతో మృతి చెందాడు. వెంకటేశ్వర్లు నిరుపేద కుటుంబ నికి చెందినవాడు కావున, తక్షణమే వెంకటేశ్వర్లు కుటుంబాన్ని ఆదుకోవాలని టీడీపీ ఇల్లందు మండల అధ్యక్షులు పుట్టా ఉపేందర్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు.

## ఓటర్ల మ్యాపింగ్‌లో 92.24 శాతం రాష్ట్రంలో మహబూబాబాద్ మొదటి స్థానం

- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, మే.23, తరంగాలు:**
శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, వివిధ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించార, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)కు ముందస్తు సన్నాహాల్లో భాగంగా మ్యాపింగ్ లో రాష్ట్రంలో అత్యధికంగా మహబూబాబాద్ జిల్లాలో 92.24 శాతం మ్యాపింగ్ చేసి. రాష్ట్రంలోనే ముందు వరుసలో మహబూబాబాద్ జిల్లా ఉందన్నారు,2002, 2025.. రెండు ఓటరు జాబితాల్లోనూ పేర్లు ఉంటే ఓటర్లు ఆధారాల కోసం ఎలాంటి ధ్రువపత్రాలు చూపాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం జరుగుతున్న మ్యాపింగ్‌లో ధ్రువపత్రాలు సమర్పించాలన్నారు,క్షేత్రస్థాయిలో బిఎల్వోలు, భారత్ ఎన్నికల చట్టం ప్రకారం ఓటర్ జాబితా తయారు చేయడం జరుగుతుందని, సవరణలకు పూర్తిగా అధికారం కలిగి ఉందని, ఓటర్ జాబితా యొక్క సమగ్రతను కాపాడడానికి కమిషన్ ప్రతి ఎన్నికలకు ముందు లేదా అవసరాన్ని బట్టి ఓటరు జాబితా సవరణలకు ఆదేశించడం జరుగుతుందని అన్నారు, ప్రస్తుతం ప్రజలు తరచుగా వలసలు వెళ్లడం వల్ల ఉన్న ఓటరు జాబితాలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయని, తద్వారా ఓటరు ఒకటి కంటే ఎక్కువ ప్రదేశాలలో నమోదు అయి ఉన్నారని, మరణించిన ఓటర్లు పేర్లు తొలగించడం, తదితర సమస్యలను ఉత్పన్నమయ్యాయి అని, అందువలన అర్హుడైన పౌరుడు కూడా ఓటరు జాబితా నుండి తప్పి పోకుండా అలాగే ఏ అనర్హుడు కూడా ఇందులో చేర్చబడుతుందని ముఖ్య లక్ష్యంతో ఎన్నికల సంఘం ఈ ప్రత్యేక సమగ్ర సవరణ ను ప్రకటించింది అన్నారు, ఎస్ ఐ ఆర్ సవరణ కోసం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా సహకరించాలని కోరారు, ఈ సమావేశంలో రాజకీయ పార్టీ ప్రతినిధులు మార్నేని వెంకన్న, సురేష్ నాయుడు, శ్యామ్ లోయ శర్మ, చక్రపాణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సూపర్డెంట్ కిరణ్, రంజిత్ తదితరులు ఉన్నారు.

# పాలీసెట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో గీతాంజలి ప్రతిభ...



**నర్సంపేట ప్రతినిధి, మే, 23(తరంగాలు )**
సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి విద్య ఎంతో అవసరం.దానికి తగిన విధంగా విద్యార్థుల అభివృద్ధికి నిరంతరం కృషి చేసే విద్యా సంస్థ గీతాంజలి విద్యాసంస్థని మరోసారి రూఢీ అయ్యే విధంగా ఈరోజు వెలువడిన పాలిసెట్ ఫలితాల్లో గీతాంజలి విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులతో అద్భుతమైన విజయాన్ని సాధించారు వారిలో ఈ . రాజ వర్ధన్ 115 మార్కులతో 247 స్టేట్ ర్యాంక్ సాధించగా, ఎం. అమృత వర్షిని 113 మార్కులతో స్టేట్ 410 ర్యాంక్ సాధించగా ఎస్.కె ఫాతిమా 110 మార్కులతో స్టేట్ 903 ర్యాంక్ సాధించి కన్నవారి కలలని సాకారం చేసే దిశగా మొదటి మైలురాయిని చేరుకొని ప్రతిభకు కొలమానం లేదని మరోసారి నిరూపించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించిన గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు గారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థి దశ నుంచే తమను తాము నిరూపించుకునే అవకాశాలు ఉంటాయని అలాంటి అవకాశాలు అందిపుచ్చుకున్న విద్యార్థులు గమ్యం చేరేవరకు విశ్రమించకుండా శ్రమిస్తే విజయం మీ వెన్నంటి ఉంటుందని తెలిపారు.అనంతరం గీతాంజలి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్ రాజేష్ గారు విద్యార్థుల విజయాన్ని ప్రశంసిస్తూ మీరు సాధించిన విజయాన్ని చూసి గర్వపడుతున్న తల్లిదండ్రుల గురువుల ఆశయాలే మెట్లుగా మార్చుకుని నిరంతరం కష్టపడి విజయం సాధించి రాష్ట్రస్థాయిలో పేరు ప్రఖ్యాతలు సాధించడం ఎంతో గర్వకారణం అని ఇదే విధంగా చివరి వరకు కష్టించి విజయాలు సాధించాలని,అలా సాధించిన మీ పేరు ప్రఖ్యాతలు చిరస్మరణీయంగా ఉండాలని విద్యార్థులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల విజయం వెనుక గీతాంజలి పాఠశాల యొక్క విద్యా విధానం, లక్ష్యాలు ప్రధాన కారణం అని ఇలాగే ఈ గీతాంజలి విద్యాసంస్థలు భవిష్యత్తులో ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆశాభావం వ్యక్తపరచారు.

# భగీరథుడి ఆశయానికి అధికారుల తూట్లు

- **కోమట్లగూడెంలో ఎనిమిది నెలలుగా మిషన్ భగీరథ పైపుల లీకేజ్**
- **రెండు ప్రధాన ప్రాంతాల్లో పగిలిన పైపులు**
- **పట్టించుకోని పాలకులు, అధికారులు**

తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో : చింతకాని :
ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీటిని అందించి, ప్రజల నీటి కష్టాలను తీర్చాలనే ఉన్నత లక్ష్యంతో రూపుదిద్దుకున్న 'మిషన్ భగీరథ' పథకం, క్షేత్రస్థాయి లో నిలిచిపోయినా అధికారుల నిర్లక్ష్యం వల్ల కోమట్లగూడెం గ్రామంలో అభాసుపాలవుతోంది.ఇంటింటికీ నీరిస్తాం... తాగునీటి బాధలు తప్పిస్తాం" అని చెప్పే అధికారులు, గత ఎనిమిది నెలలుగా లీకేజీలతో వృథా అవుతున్న నీటిని, దాహంతో అల్లాడుతున్న గ్రామస్తుల ఆక్రందనలను పట్టించుకోవడంలో ఘోరంగా విఫలమయ్యారు. కోమట్లగూడెం గ్రామంలో నెలకొన్న రెండు ప్రధాన సమస్యలపై గ్రామస్తులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా, ఫిర్యాదులు చేసినా అధికారుల గుండె కరగకపోవడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

### సాగర కాలువ వద్ద ఎనిమిది నెలలుగా వృథా అవుతున్న జలాలు

కోమట్లగూడెం గ్రామం నుండి నాగిలిగొండ పోయే దారిలో, సాగర కాలువ సమీపంలో గత ఎనిమిది నెలల క్రితం మిషన్ భగీరథ ప్రధాన పైపులైన్ పగిలిపోయింది. అప్పటి నుంచి ప్రతిరోజూ వేలాది లీటర్ల శుద్ధి చేసిన తాగునీరు వృథాగా రోడ్లపాలు, కాలువల పాలు అవుతోంది. దీనివల్ల ఒకవైపు ప్రభుత్వ సంపద బూడిదలో పోసిన పన్నీరవుతుంటే, మరోవైపు పైపులైన్ రిపేరు చేయాలంటూ గ్రామస్తులు మండల అధికారులకు, సంబంధిత సిబ్బందికి వినతులు ఇచ్చి అలసిపోయారు. సమస్యను పరిష్కరిస్తాం' అనే కనీస స్పందన కూడా అధికారుల నుండి కరువైందంటే వారి నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.



మూలగొంది వీధిలో నీరు లేక 10 ఇళ్ల వాసుల అవస్థలు మరోవైపు, గ్రామంలోని మూలగొంది ఎలమద్ది శేషమ్మ ఇంటి ముందు కూడా గత ఎనిమిది నెలలుగా మిషన్ భగీరథ పైపు పగిలిపోయింది. ఈ లీకేజీ కారణంగా వీధిలోని దాదాపు 10 ఇళ్లకు తాగునీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. ఇంట్లో నిత్య అవసరాలకు, వంట వండుకోవడానికి చుక్క నీరు రాక ఆయా కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. పొరుగు వీధుల నుంచో, బావుల నుంచో నీటిని తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ విషయమై గ్రామ పంచాయతీ అధికారులకు, మండల స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసినా, ఏ ఒక్క అధికారి కూడా అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదు. ప్రశ్నార్థకంగా మారిన మిషన్ భగీరథ లక్ష్యం వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి నిర్మించిన ఈ ప్రతిష్టాత్మక పథకం యొక్క అసలు ఉద్దేశం... ప్రజల దాహార్తిని తీర్చడం. కానీ, క్షేత్రస్థాయి అధికారుల బాధ్యతారాహిత్యం వల్ల పథకం లక్ష్యం దారి తప్పుతోంది. ఒకవైపు నీరు వృథా అవుతుంటే, మరోవైపు ప్రజలు నీళ్ల కోసం అల్లాడుతున్నారు. ఎనిమిది నెలల సమయం అంటే చిన్న విషయం కాదు. అధికారుల ఈ తాత్సారం వారి అలసత్వానికి నిదర్శనం.


### ఇకనైనా కనువిప్పు కలుగుతుందా?

కోమట్లగూడెం గ్రామస్తుల సహనానికి అధికారులు ఇంకా పరీక్ష పెట్టకుండా, తక్షణమే స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నాగిలిగొండ దారిలోని సాగర కాలువ వద్ద మూలగొంది వీధిలో పగిలిన పైపులను యుద్ధప్రాతిపదికన మరమ్మతు చేయాలి. నిలిచిపోయిన 10 ఇళ్లకు తాగునీటి సరఫరాను పునరుద్ధరించి, గ్రామంలోని నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోమట్లగూడెం ప్రజలు ఉన్నతాధికారులను గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో గ్రామస్తుల నిరసన సెగలు తప్పవని హెచ్చరించారు.

# నాయకులగూడెం చెరువులో అక్రమ మట్టి తవ్వకాలు

- **స్థానిక ప్రజా ప్రతినిధి అండతో అక్రమ మట్టి తరలింపు**
- **అనుమతులతో సంబంధం లేవంటున్న అక్రమార్కులు**
- **చోద్యం చూస్తున్న పలు శాఖ అధికారులు**

**ఇల్లందు ప్రతినిధి మే 23, ( తరంగాలు):**
షెడ్యూల్ ప్రాంతమైన ఇల్లందు మండలం కోమ్ముగూడెం గ్రామపంచాయతీ పరిధిలోగల నాయకులగూడెం చెరువు నుండి రెవెన్యూ,ఇరిగేషన్, భూగర్భగనల శాఖ, పెసా కమిటీ అనుమతులు లేకుండా, అక్రమార్కులు అక్రమంగా జెసిబి తో ఐదు ఫీట్ల లోతు 5 ఎకరాల మేర మట్టిని తోడేస్తూ రాత్రింబవళ్లు తేడా లేకుండా టిప్పర్ల ద్వారా వేల టిప్పుల మట్టిని వేరే గ్రామాలకు తరలిస్తూ కోట్లల్లో సొమ్ము చేసుకుంటున్నారని ఆదివాసి సంఘాలు, స్థానిక ప్రజలు తెలిపారు. చెరువు మట్టి లేదా పూడిక మట్టి తోలడానికి స్థానిక రెవిన్యూ, ఇరిగేషన్, భూగర్భ శాఖ నుండి అనుమతులు తప్పనిసరి కానీ ఇక్కడ అవేమీ లేవు దానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఫిఫ్త్ షెడ్యూల్ ప్రాంతాలలో ఆదివాసి చట్టాలకు విరుద్ధంగా స్థానిక పంచాయతీ కార్యాలయం ముందు నుండి మట్టితో కూడిన టిప్పర్లు నడుస్తున్న విషయాన్ని, పై అధికారులకు సమాచారం అందించక పోవడం వెనక అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చెరువు అక్రమ మట్టి తోలకాల వ్యవహారం స్థానిక అధికారుల కనుసనల్లో, ప్రజా ప్రతినిధి అండదండలతో నడుస్తున్నట్లు సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. చెరువు శిఖం భూమి లేదా (ఎఫ్ టి ఎల్ ) అని నిర్ధారించుకొని దాని పరిమితి, లోతు, చెరువు మట్టి కేవలం రెండు అడుగులు (0.6 మీటర్లు) లోతు వరకు మాత్రమే తోవ్వాలి కానీ నిబంధనలు, పరిమితులు లేకుండా అక్రమార్కులు, అధికారుల తీరుతో, చూయించేది గోరంత తరలించేది కొండంతగా తయారైందని అన్నారు. రాబోవు రోజుల్లో చెరువు కట్టకు నష్టం వాటిల్లె ప్రమాదం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న మట్టి మాఫియాను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నట్లు ఆదివాసి సంఘాలు పేర్కొన్నాయి.





## మోడల్ స్కూల్, కళాశాలలో ఇంటర్ ప్రవేశాలకు నోటిఫికేషన్

**జఫర్గడ్ ప్రతినిధి, మే 23,(తరంగాలు):**
మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.10వ తరగతి పాసైన విద్యార్థులు ఈనెల 25వ తారీకు వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. tgms.telangana. gov. అఅ వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జఫర్గడ్ మోడల్ స్కూల్ లో ఎంపీసీ, బైపిసి, సిఇసి, ఎసిఇ ,ఒకేషనల్ కోర్సులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.
విద్యార్థులకు ఎలాంటి ఫీజు లేకుండా అనుభవం గల అధ్యాపకులచే నాణ్యమైన బోధన, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్ అందిస్తామని పేర్కొన్నారు. అమ్మాయిలకు హాస్టల్ సదుపాయం ఉందన్నారు. పక్కా భవనం, మంచి తరగతి గదులు, డిజిటల్ తరగతులు, ఫర్నిచర్, ల్యాబ్ లు, లైబ్రరీ , క్రీడలు- క్రీడా మైదానం ఉన్నాయని తెలిపారు. స్కూల్ లోపల వరకు వాహనాలు రావడానికి రోడ్డు సౌకర్యం ఉందని పేర్కొన్నారు. జఫర్గడ్ తో పాటు చుట్టుపక్కల మండలాల విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని తెలియజేశారు.

THARANGALU DAILY NEWS
ఆదివారం, 24 మే, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా తిప్పర్తి శ్రీధర్ నియామకం



**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, మే.23,తరంగాలు:** కాంగ్రెస్ పార్టీ మహబుబాబాద్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులుగా మహబూబాబాద్ పట్టణంలోని గుమ్ముదురు ప్రాంతానికి చెందిన తిప్పర్తి శ్రీధర్ ఎంపికయ్యారు. శుక్రవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ 33 జిల్లాల అధ్యక్షులను ప్రకటించారు. యువకులు, విద్యావం తులు, సామజిక స్పృహ కలిగిన వారికి ప్రాధాన్యత కల్పిం చినట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో,దళిత ఉద్యమల్లో విద్యార్థి దశ నుండి తెలంగాణ ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషించారు.గతంలో ఎన్ ఎస్ యు ఐ , యువజన కాంగ్రెస్ లో పని చేశారు. అని గత ఎన్నికల్లో పార్లమెంట్ ఇంచార్జ్ గా పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి బాధ్యతలు కల్పించడం సంతోషంగా ఉందని అన్నారు. అగ్ర నాయకులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధిల ఆదేశాలకు అనుగుణంగా క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తనని నాకు ఈ యొక్క పదవి రావడానికి కృషి చేసిన రాష్ట్ర ఎస్సీ విభాగం అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రులు సీతక్క,పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ఎంపీలు వేం నరేందర్ రెడ్డి,బలరాం నాయక్,డీసీసీ అధ్యక్షులు, ఉమా మురళి నాయక్,జిల్లా ఎమ్మెల్యేలు డాక్టర్ మురళి నాయక్,విప్ రాంచంద్రనాయక్ కోరం కనకయ్య,యశస్విని రెడ్డి,గ్రంధాలయ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉప సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడిగా కొమ్ము రమేష్



**పర్వతగిరి,మే 23(తరంగాలు):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం రావూరు గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ కొమ్ము రమేష్ ను వరంగల్ జిల్లా ఉప సర్పంచుల ఫోరం ఉపాద్యాక్షుడిగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర ఉప సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు బొట్ల కార్తీక్ తెలిపారు. రాష్ట్ర ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు లావుడ్య రాములు నాయక్ ఆదేశాల మేరకు ఈ నియామకం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కొమ్ము రమేష్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలో ఉన్న ఉప సర్పంచులకు ఎలాంటి సమస్యలు ఉన్న తాను ముందుండి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా లోని అన్ని గ్రామాల ఉప సర్పంచ్లు పాల్గొన్నారు.




## హిందూ ధర్మ సమ్మేళన సభను విజయవంతం చేయాలి




**పర్వతగిరి, మే 23(తరంగాలు):** మండల కేంద్రంలోని జేఆర్ఆర్ గార్డెన్ లో ఆదివారం సాయంత్రం 5:00 గంటలకు నిర్వహిస్తున్న హిందూ సమ్మేళనం సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హిందూ సమ్మేళన నేతలు పిలుపునిచ్చారు. సమ్మేళన బాధ్యులు శనివారం మండల కేంద్రంలోని జేఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో సభ ఏర్పాట్లను పరిశీలించి,పట్టణ కేంద్రంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందించి, సభకు ఆహ్వానించారు. హిందూ ధర్మ సమ్మేళనంలో భాగంగా ముందుగా అంబేద్కర్ సెంటర్ నుంచి జేఆర్ఆర్ గార్డెన్ వరకు నిర్వహించే ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ... హిందూ ధర్మం, హిందూ సంస్కృతి సాంప్రదాయాలు భావితరాలకు చాటి చెబుతూ సమాజాన్ని చైతన్యవంతం చేసేందుకు హిందూ సమ్మేళనం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పర్వతగిరి మండల కేంద్రంలో హిందూ సమ్మేళనం నిర్వహించడం ప్రతి ఒక్కరూ అదృష్టంగా భావించాలని, దేశాన్ని విశ్వ గురువుగా నిర్మాణం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా మరియు ముఖ్య వక్తలుగా సంగవక్త లక్ష్మణ్ సుధాకర్,మహిళా వక్త వసుంధర, స్వామిజీ శ్రీ జ్ఞాన చైతన్య నందస్వామీ జీ, గూడెల్లి శివప్రసాద్ హాజరవుతారని తెలిపారు. హిందూ సమ్మేళనానికి ప్రతి గ్రామం నుంచి పెద్ద ఎత్తున హిందువులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు స్థానిక సర్పంచ్ చీదురు శంకర్, అధ్యక్షులు చిదురాల వేణుగోపాల్, వ్యాఖ్యాత గూడెల్లి శివ ప్రసాద్,కమిటీ సభ్యులు ప్రతాప్ రెడ్డి, సంపెల్లి పరమేశ్వరరావు, చెవ్వ రాము,శ్రీనివాస్,విశ్రాంత ఉపాధ్యాయులు సురేందర్ రావు, రాణా ప్రతాప్, కొల్లూరి రవి, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గుడి తిరిగి పునరుద్ధరణ, నూతన దర్గా ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

- **మల్లి బాబు యాదవ్, షేక్ పతే మహమ్మద్, ఏపూరి మహేందర్**

**ఇల్లందు ప్రతినిధి మే 23, ( తరంగాలు):** కామేపల్లి మండలం జోగుగూడెం గ్రామంలో ని పురాతన ఆంజనేయ స్వామి గుడి కి రహదారి సౌకర్యం లేక, రోడ్డుకు దిగువ కావడం వలన భక్తులు అసౌకర్యానికి గురువుతున్నందుకు తిరిగి గుడిని పైకి లేపి, నూతన కట్టడాలతో పునరుద్ధరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఊట్కూరు గ్రామంలో నూతనంగా ముస్లింల ప్రార్థనా మందిరం ( దర్గా)ను నిర్మించడం జరిగింది. శనివారం నాడు జరిగిన దర్గా ప్రారంభోత్సవ,గుడి పునరుద్ధరణ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి షేక్ పతే మహమ్మద్, జిల్లానాయకులు ఏపూరి మహేందర్, రాయల ఉపేందర్ పాల్గొని ఊటుకూరు లోని జాన్ పహాడ్ సైదులు దర్గాకొరకు విరాళం ఇచ్చిన స్థలదాత ప్రొద్దుటూరు అనంతరాములు -జయమ్మ గార్లను, దర్గా నిర్మాణానికి 500000/- రూపాయలు విరాళం ఇచ్చిన షేక్ పెద్ద మల్సూర్ -లతిఫ్ గార్ల జ్ఞాపకార్థం షేక్ రఫీ - సమీరా బేగం(వైజాగ్)గార్ల ను ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ, తరతరాలుగా మన దేశంలో గుడి మసీదు చర్చి లలో ప్రజలు ప్రార్థన చేసుకుంటూ సర్వమత సమానత్వంతో ఉంటున్నారని, మధ్యలో వచ్చిన కొన్ని మతతత్వ పార్టీలు అవిచ్చిన్నకర శక్తులతో మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయంగా లబ్ధి పొందుతున్నారని, ఇది మన దేశానికి సంబంధించిన సాంప్రదాయం కాదని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి కోసం మాత్రమే రాజకీయాలు వాడుకోవాలని, ప్రజల మనోభావాలపై మత సాంప్రదాయాన్ని రుద్ది, దేశంలో అశాంతి కలిగించకూడదని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా సైదమ్మ లక్ష్మణ్, జర్పుల అనిత గణేష్, హట్కర్ శంకర్, బట్టు శంకర్, జరపల రామోజీ, ఇస్లావత్ స్వామి, జర్పుల రాము, జర్పుల చంద్రు, జర్పుల బాలాజీ, జర్పుల మోతిలాల్, సలీం, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.






# కేసముద్రం పీఎం శ్రీ పాఠశాలలో 'మాక్ పార్లమెంట్'.. అదరగొట్టిన విద్యార్థులు




**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, మే.23, తరంగాలు:** పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ నందు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా విద్యార్థుల చేత మాక్ పార్లమెంట్ నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా నిజంగా పార్లమెంట్లో సమావేశాలు ఎలా జరుగుతాయో అలాగే నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ప్రశ్నోత్తరాల సమయం, అదేవిధంగా ఒక బిల్లును ప్రవేశపెట్టడం దాన్ని ఏ విధంగా ఆమోదింప చేయడం. అనే అంశాలను ప్రదర్శిస్తూ. నిజమైన పార్లమెంటును తలపించేలా విద్యార్థులు అద్భుతమైన టువంటి ప్రదర్శనను చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి కాలేరు యాదగిరి, మాట్లాడుతూ విద్యార్థులకు పార్లమెంట్ మీద అందులో జరిగే సమావేశాల మీద ప్రతి అవగాహన ఉండాలని విద్యార్థులు ఈ రోజు ఇలాంటి ప్రదర్శన నిర్వహించడం చాలా బాగుందని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు, మాట్లాడుతూ ఎండల్లో సైతం విద్యార్థులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం చాలా గొప్ప విషయం అని పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు , యాదగిరి, సురేష్ లక్ష్మి కుమారి, శ్రీవిద్య, నాగయ్య , సమీనా తదితరులు పాల్గొన్నారు.




# అగ్నిమాపక కేంద్రానికి అడుగులు

**18 పోస్టుల మంజూరు తో క్యాబినెట్ ఆమోదం**



కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,మే. 23, తరంగాలు:రెండు దశాబ్దాల కల ఎట్టకేలకు సహకారం అయింది.రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయంతో వడివడిగా అగ్నిమాపక కేంద్రానికి అడుగులు పడుతున్నాయి. కేసముద్రంలో అగ్నిమాపక కేంద్రం కావాలని దాదాపు 20 సంవత్సరాలుగా ఇక్కడి ప్రజలు, వ్యాపారస్తులు కోరు తున్న మంజూరుకు నోచుకోలేదు. కానీ స్థానిక రాజ్యసభ సభ్యులు అయిన వేం నరేందర్ రెడ్డి కృషితో ఫైర్ స్టేషన్ తో పాటు పద్దెనిమిది పోస్టులు మంజూరు చేయడంతో స్థానిక ప్రజలు అర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. వేం నరేందర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితులు అవడంతో కేసముద్రానికి అనేక అభివృద్ధి కార్యక్రమాలు రావడం జరుగుతుంది అని ప్రజలు, పార్టీ కార్యకర్తలు వారి అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇకముందు కూడా వేం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేసముద్రం అనేక విధాలుగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.